## :: " సుందరకాండ పఠనం " - శ్రీ అన్నమయ్య సంకీర్తన :: 09.04.2021 ::

**01.** పల్లవి : కంటి శుక్రవారము గడియ లేడింట ।
అంటి అలమేల్మంగ అండ నుండే స్వామిని ॥ ॥ కంటి ॥

**02.** చరణం : సొమ్ములన్నీ కడబెట్టి సొంపుతో గోణముగట్టి ।
కమ్మని కదంబము కప్పు పన్నీరు ।
చెమ్మతోన వేష్టువలు రొమ్ముతల మొలచుట్టి ।
తుమ్మెద మైచాయతోన నెమ్మది నుండే స్వామిని ॥ ॥ కంటి ॥

**03.** చరణం : పచ్చకప్పురమె నూఱిపసిడి గిన్నెల నించి ।
తెచ్చి శిరసాదిగ దిగనలది ।
అచ్చెరపడి చూడ అందరి కన్నులకింపై ।
నిచ్చమల్లెపూవు వలె నిటుతానుండే స్వామిని ॥ ॥ కంటి ॥

**04.** చరణం : తట్టు పునుగే కూరిచి చట్టలు చేరిచినిప్పు ।
పట్టి కరగించి వెండి పళ్యాల నించి ।
దట్టముగ మేనునిండ పట్టించి దిద్ది ।
బిట్టు వేడుక మరియు చుండే బిత్తరి స్వామిని ॥ ॥ కంటి ॥

\- - -